**<u>పత్రికా ప్రకటన</u>** **తేది: 29.01.2018**

# <u>విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్ ఆద్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్</u>

ది.28.01.2018 తేదిన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ లా అండ్ ఆర్డర్-1, శ్రీ క్రాంతీ రాణా టాటా ఐ.పి.ఎస్ గారి ఆద్వర్యంలో విజయవాడ నగరంలోని వివిధ కూడళ్ళనందు ట్రాఫిక్ పోలీసు అదికారులు ఈరోజు రాత్రి 09.00 గంలల నుండి 11.30 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు సిబ్బందితో డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని 1) ఇబ్రహీంపట్నం రింగ్, 2) ప్రకాశంబ్యారేజ్, 3) పాముల కాలువ, 4) వారధి సెంటర్, 5) వెటర్నరీ జంక్షన్, 6) పదవలరేవు, 7) బుడమేరు సెంటర్, 8) ఫుడ్ జంక్షన్, 9) ఎనికేపాడు జంక్షన్, 10) అమ్మాకళ్యాణ మండపం, 11) యనమలకుదురు టెంపుల్ వద్ద రాత్రి 09.00 గంటల నుండి 11.30 గంటలవరకు ట్రాఫిక్ అధికారులు సిబ్బందితో వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తు వాహనాలను నడుపుతున్న **మొత్తం.125** మందిని అధుపులోకి తీసుకుని వారి వాహనాలను సీజ్‌చేయడం జరిగినది.

ఇందులో భాగంగా ది.29.01.2018వ తేది వ్యాస్ కాంప్లెక్స్‌నందు పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్‌లో ప్రతి వాహనదారుడు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్, ఇన్సురెన్సు కలిగా ఉండి, హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ చెయ్యరాదని, మధ్య సేవించ వాహనాలను నడపరాదని విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

ఈ కౌన్సిలింగ్ నందు వాలంటరీ హెల్త్ ఎడ్యుకేషన్ ఎకానమీ డెవలప్మెంట్ యూనిట్ స్వచ్ఛంద సంస్థ ఎగ్జిక్యుటివ్ డైరెక్టర్ ఎ.వాసు గారు పాల్గొని రోడ్ ప్రమాదములు జరగకుండా తీసుకోవాల్సి జాగ్రత్తలు మరియు రోడ్ భద్రతలో విద్యార్థులు పాత్ర గురించి అవగాహన కల్పించారు.

2018వ సంవత్సరం ఇప్పటివరకు నగరంలో మొత్తం.631 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగ రూ.3,10,500 ఫైన్ విధించడమైనది. వాటిలో 181 డిస్పోజల్ కాగా మరియు 7 వ్యక్తులకు జైలు శిక్ష విధించడమైనది.

2018వ సంవత్సరం ఇప్పటి వరకు నగరంలో మొత్తం.35,087 హెల్మెట్ లేకుండా నడుపు వారిని పట్టుకుని కేసులు నమోదు చేయగా రూ.8,79,100 ఫైన్ విధించడమైనది. వాహనదారుల నుండి రూ.8,791 ఫైన్‌ను ఇప్పటి వరకు వసూలు చేయడమైనది.

విజయవాడ సిటీలో ప్రతి రోజు వాహన తనిఖీలు నిర్వహించబడతాయని తెలిపారు. వాహన తనిఖీ సమయంలో, పోలీసులు వాహనాలు ఆపినప్పుడు, వాహనాలు ఆపకుండా, ఓవర్ స్పీడుతో డ్రైవ్ చేసి, అక్కడినుండి తపించుకొనే ప్రయత్నంలో ప్రమాదాలకి గురువుతారని, వారి ప్రాణాలకే కాకుండా ప్రక్కవారి ప్రాణాలకి కూడా హని జరుగుతుందని, ప్రజలు పోలీసు వారికి వాహన తనిఖీ సమయంలో సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎ.డి.సి.పిలు శ్రీ టి.వి.నాగరాజు గారు, టి.రామప్రసాద రావు గారు, ట్రాఫిక్-2 ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ట్రాఫిక్-3 ఏ.సి.పి శ్రీ రమేష్ గారు, మరియు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

-- xx --